జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 24-08-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 108 పేజీలు: 8 వెల : రూ.7



సమస్యల పరిష్కారానికే..

## ప్రజాపరిష్కార వేదిక

* ఎస్పీ కేవీ మహేశ్వర్‌రెడ్డి
* కాశీబుగ్గలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక
* 15 ఫిర్యాదులు స్వీకరణ


**పలాస, ఆగస్టు 23 (వార్త):** ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేశామని ఎస్పీ కేవీ మహేశ్వర్‌రెడ్డి అన్నారు. శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయం ఈ ప్రాంతవాసులకు దూరంగా ఉన్నందున కొందరు ఫిర్యాదు చేసేందుకు ముందుకురావడం లేదని తెలిసి కాశీబుగ్గలో ప్రతి శుక్రవారం ఈవేదికను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకు రావాలన్నారు. శుక్రవారం ఉదయం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి 15 ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించడమే గాకుండా వారితో ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. సత్వరం న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఇచ్ఛాపురం, సోంపేట, కంచిలి, వజ్రపు కొత్తూరు, మందస, పలాస, నందిగాం, టెక్కలి, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, మెళియాపుట్టి మండలాల ప్రజలు తమ ఫిర్యాదులను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ ప్రజలు వారి సమస్యలు తెలిపేందుకు దూర ప్రాంతం ప్రయాణం చేయవలసి వస్తుందని గమనించి కాశీబుగ్గ కేంద్రంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి శుక్రవారం ఇక్కడ అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు, వినతులు, అర్జీలు స్వీకరిస్తామని తెలిపారు.

గ్రామాభివృద్ధికే..

# గ్రామసభలు

* 912 పంచాయతీల్లో గ్రామసదస్సులు
* గ్రామ నిర్మాణంతోనే గ్రామ వికాసం
* గ్రామస్వరాజ్య స్థాపనలో భాగస్వాములు కావాలి
* రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
* సానివాడలో గ్రామసభ

**శ్రీకాకుళం, ఆగస్టు 23 (వార్త):** గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని, జిల్లాలో 912 పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సదస్సులు నిర్వహించామని, ఉపాధి హామీ పనుల ద్వారా చేపట్టాల్సిన అభివృద్ధిపై ప్రజలతో తీర్మానాలు చేయిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. డ్రెయిన్ లేని, సిమెంట్ రోడ్డు లేని గ్రామాలను రెండేళ్లలోనే తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. శ్రీకాకుళం రూరల్ మండలం సానివాడ గ్రామ పంచాయతీలో శుక్రవారం ఉదయం జరిగిన గ్రామ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై రచ్చబండ వద్ద మాట్లాడారు. సానివాడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహతో గ్రామ స్వరాజ్య స్థాపనకు భాగస్వామ్యం కావాలన్నారు. గ్రామ స్తులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథ కం గ్రామ సభల నిర్వహణతో స్థానిక సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కరించేందుకు, ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి ఈ సభలు దోహదపడతాయని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ గ్రామ సమ స్యలు నమోదు చేసుకోవాలని, ప్రజలు చెయ్యి చెయ్యి కలిపి గ్రామాభివృద్ధికి సమష్టి కృషి చేయాలన్నారు. గ్రామ సర్పంచ్ రుప్ప లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో వెంకటేశ్వర రావు, డ్వామా పీడీ ఎన్.వి. చిట్టి రాజు, తదితరులు పాల్గొన్నారు.




బోటు బోల్తా..

## మత్స్యకారుడు మృతి

* మంచినీళ్లపేటలో విషాదం

**వజ్రపుకొత్తూరు, ఆగస్టు 23 (వార్త):** వజ్రపు కొత్తూరు మండలం మంచినీళ్లపేట గ్రామానికి చెందిన సూరాడ అప్పలస్వామి (60)తో పాటు మరో ఐదుగురు మత్స్యకారులు చేపలు వేట కోసం సముద్రంలో వెళ్లారు. అక్కడ నుండి సాయంత్రం ఒడ్డు వచ్చిన సమయంలో అలలు తాకిడి ఎక్కువ కావడంతో ఫైబర్ బోటు బోల్తా పడింది. దీంతో అప్పలస్వామి మృతి చెందినట్లు మత్స్యకారులు చెప్పారు. ఈ సంఘటన తెలిసిన వెంటనే మృతుడు బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. మృతుడికి భార్య ఈశ్వరమ్మ, పిల్లలు లింగరాజు, నీలవేణి ఉన్నారు. దీనిపై స్థానిక మత్స్య శాఖ అధికారులకు, వజ్రపుకొత్తూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై గ్రామ వీఆర్వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై బి.రామారావు తెలిపారు. అప్పలస్వామి కుటుంబానికి అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ సర్పంచ్ గుల్లా చిన్నారావు, ఎంపీటీసీ వంక రాజు సొసైటీ అధ్యక్షులు, గ్రామస్తులు కోరారు.

విద్యార్థినులతో

## అసభ్యకర ప్రవర్తన

**పలాస, ఆగస్టు 23(వార్త):** పలాస జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఓ విద్యార్థి తోటి విద్యార్థినులతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడు. విద్యార్థినులు తమ తల్లి దండ్రులకు ఈవిషయం చెప్పడంతో వారు హెచ్‌ఎం దృష్టికి తీసుకువెళ్లారు. విద్యార్థిని గాడిలో పెట్టాల్సిన హెచ్‌ఎం మౌనం వహించడమే గాకుండా వాగ్వాదానికి దిగాడు. దీంతో వారంతా ఎదురుతిరిగారు. ఉపాధ్యాయులు వారిని సముదాయించడంతో వివాదం సద్దుమణిగింది. ఆ తర్వాత విద్యార్థినుల తల్లిదండ్రులు కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేస్తున్నామని కాశీబుగ్గ టౌన్ సీఐ మోహన రావు తెలిపారు.




వైసీపీ మహిళా జిల్లా అధ్యక్ష పదవికి..

# చింతాడ మంజూ రాజీనామా

* టెక్కలి వైసీపీలో రోజుకో ట్విస్టు
* తలలు పట్టుకుంటున్న క్యాడర్

**టెక్కలి, ఆగస్టు 23 (వార్త):** వైసీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు చింతాడ మంజు శుక్రవారం తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌కు, పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్‌కు రాజీనామా పత్రాలు పంపించారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ వ్యక్తిగత కారణాలు దృష్ట్యా తన పదవికి రాజీనామా చేశానన్నారు. టెక్కలి నియోజకవర్గంలో వైసీపీ జరుగుతున్న నష్టాలు, కష్టాలపై పార్టీ అధినేతకు లేఖ ద్వారా వివరిస్తానన్నారు. కాగా, టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి పదవి కేటాయించకపోవడంతోనే చింతాడ మంజు అసంతృప్తితో తన పదవికి రాజీనామా చేశారన్న గుసగుసలు టెక్కలిలో వినిపించింది. గురువారం టెక్కలి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జిగా ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌ను అధిష్టానం తొలగించి పేరాడ తిలక్‌కు ఆ బాధ్యతలు అప్పగించింది. నియోజకవర్గ సమన్వయకర్త పదవిపై ఆశలు పెట్టుకున్న మంజుకు నిరాశ ఎదురవడంతో.. రాజీనామా చేశారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈమె భర్త చింతాడ గణపతిరావు వైసీపీలో ఉన్నారు. వైసీపీ ఆవిర్భావం నుంచి చింతాడ మంజుతో పాటు భర్త గణపతి కష్టపడి పనిచేశారు. పార్టీ బలోపేతానికి వారు కృషి చేశారు. గత ఎన్నికల్లో టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ కోసం విశ్వ ప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోయింది.


Smt. Chintada Manju
District Mahila President
Copy to Sri Dharmana Krishna Das garu
Smt. Chintada Manju

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## ఘనంగా ప్రకాశం పంతులు జయంతి

**ఎల్ఎన్‌పేట, ఆగస్టు23(వార్త):** లక్ష్మీనర్సుపేట ప్రాథమిక పాఠ శాలలో ఆంధ్రరాష్ట్రం తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కాళీ ప్రసాద్, ఏవో హిమావతి, ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ ఎంకే మిశ్రో మాస్టారు, ఉపాధ్యాయులు టి.ఉపేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రకాశం పంతులు జీవిత విశేషాలను వక్తలు విద్యార్థులకు వివరించారు.

# టంగుటూరి ధీరోదాత్తుడు

### * ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి * ఎస్పీ కార్యాలయంలో ప్రకాశం పంతులు జయంతి

**శ్రీకాకుళం క్రైం, ఆగస్టు23 (వార్త):** స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్ర రాష్ట్రానికి మొదట ముఖ్యమంత్రి ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ధీరోదాత్తుడని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి అన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి పురస్కరించుకుని శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రకాశం పంతులు చిత్రపటానికి ఎస్పీ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించి ఎన్నో సవాళ్లను అధిగమించి ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ప్రకాశం పంతులు చేశారన్నారు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణయాత్మక పాత్రను పోషించారన్నారు. సైమన్ గో బ్యాక్ అంటూ నినదించి ఆంధ్ర కేసరిగా పేరు పొందారని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ జి.ప్రేమ్ కాజల్, డీఎస్పీ ఎల్.శేషాద్రి, ఏవో గోపినాథ్, సీఐ దేవుళ్ళు, ఆర్ఐ నర్సింగరావు ఎస్ఐలు, కార్యాలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



### టంగుటూరికి నివాళి

ఆంధ్ర రాష్ట్రానికి మొట్టమొదటి ముఖ్యమంత్రిగా టంగుటూరి ప్రకాశం పంతులు పనిచేశారని డీఆర్డీఏ పీడీ పెద్దింటి కిరణ్ కుమార్ అన్నారు. డీఆర్డీఏ కార్యాలయంలో ప్రకాశం పంతులు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనలో ప్రకాశం పంతులు కీలకపాత్ర పోషించారన్నారు. అలాగే మద్రాసులో జరిగిన సైమన్ కమిషన్ ప్రదర్శనలో తుపాకీకి ఎదురుగా వెళ్లి తన గుండె చూపించి ఆంధ్ర కేసరి అని బిరుదు పొందారన్నారు. ఆంధ్రకేసరికి ఉత్తరాంధ్రతో అవినాభావ సంబంధం ఉందని చెప్పారు. ఆయన పేరిట ప్రకాశం జిల్లా ఏర్పాటైందన్నారు. కార్యక్రమంలో ఏవో దొర, మూర్తి, శ్రీధర్, మాధవి, భీమా సిబ్బంది పాల్గొన్నారు.

### తెల్లదొరలను గడగడలాడించిన టంగుటూరి

తెల్లదొరలను గడగడలాడించిన ధీరుడు టంగుటూరి ప్రకాశం పంతులు అని జిల్లా రెవెన్యూ అధికారి అప్పారావు అన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రకాశం పంతులు చిత్రపటానికి జిల్లా రెవెన్యూ అధికారి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం డీఆర్వో మాట్లాడుతూ ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో ఎంతో చురుకుగా, కీలకంగా వ్యవహరించారన్నారు. ఆనాడు విశాఖ జిల్లాలోని శృంగవరపుకోట (ఎస్.కోట)నియోజకవర్గం నుంచి టంగుటూరి ఎంఎల్ఏగా ఎన్నికయ్యారని తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి అనురాధ, కలెక్టరేట్ ఏవో సూర్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.








## ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం

**పలాస, ఆగస్టు 23(వార్త):** బ్రాహ్మణతర్లా హైస్కూల్‌లో జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఉన్న చంద్రయాన్–3 ల్యాండర్ పెయింటింగ్ వద్ద జాతీయ జెండాలతో జై విజ్ఞాన్ జై భారత్ అంటూ ఉపాధ్యాయులు, విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ చంద్రయాన్–3 ల్యాండర్ విక్రమ్ 2023 ఆగస్టు 23న చంద్రుడి దక్షిణ ధ్రువానికి సమీపంలో సురక్షితంగా సాఫ్ట్ ల్యాండ్ చేసిన తొలి దేశంగా చరిత్ర సృష్టించిందన్నారు. చంద్రయాన్–3 ప్రయోగం విజయవంతమైన నేపథ్యంలో ఈ ఏడాది తొలిసారి జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని చేసుకుంటున్నామని చెప్పారు. అంతరిక్ష, రక్షణ రంగంలో మనం మంచి ప్రగతిని సాధించామని అయితే ఆవిష్కరణల విషయంలో మాత్రం వెనుకబడి ఉన్నామని ఈ లోటును పూరించాల్సిన అవసరం ఉందని విద్యార్థులు ఆ దిశగా కృషి చేసి శాస్త్ర సాంకేతిక రంగంలో దేశాన్ని అభివృద్ధి పదంలో నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్వీ రమణారావు, సైన్స్ ఉపాధ్యాయులు కొయ్యల శ్రీనివాసరావు, సుధాకుమారి, పద్మ, చంద్రశేఖర్, శివ ప్రసాద్, మెహర్ సుధ, క్రిష్ణవేణి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో చురుకైన పాత్ర



**పలాస, ఆగస్టు23 (వార్త):** పలాస కాశీబుగ్గ మున్సిపల్ కార్యాలయంలో మొట్టమొదటి ఆంధ్ర ముఖ్యమంత్రి టంగుటూరు ప్రకాశం పంతులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టంగుటూరి చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ టి .నాగేంద్ర కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరిస్తాం

### * మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
### * టెక్కలిలోని పలు ప్రాంతాల్లో పర్యటన

**టెక్కలి, ఆగస్టు 23 (వార్త):** టెక్కలి పట్టణంలో రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం సాయంత్రం సుడిగాలి పర్యటన చేశారు. ద్విచక్ర వాహనంపై స్థానిక ప్రజలతో కలిసి అయ్యప్ప నగర్, మందాపోలం, భవానీ నగర్ కాలనీల్లో కలియ తిరిగారు. వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. పట్టుమహాదేవి కోనేరు సుందరీకరణ చేసి ఆహ్లాదకరంగా మార్చేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని అప్పటికప్పుడే స్థానిక అధికారులకు ఆయన ఆదేశించారు. కాలనీల్లో ప్రజల నివాసాల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రెయిన్ సమస్యలు, రహదారి సమస్యలు, భూముల ఆక్రమణలు తదితర అంశాలపై సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ఆయన పర్యటనలో పెద్ద ఎత్తున ప్రజలు



భాగస్వాములు అయ్యారు. ప్రజా సమస్యలు పరిష్కారమే పరమావధిగా పనిచేయాలని అచ్చెన్నాయుడు సూచించారు. ఆయన వెంట నేతలు బగాది శేషగిరిరావు, తదితరులు ఉన్నారు.

## నేరస్తులను కఠినంగా శిక్షించండి



**పలాస, ఆగస్టు23(వార్త):** ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో, హాస్పి టళ్లలో మహిళా వైద్యుల, నర్సుల, ఉద్యోగుల రక్షణ కోసం ప్రభుత్వాలు ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలని, కలకత్తాలో మహిళా వైద్యురాలిని హత్య చేసిన నేరస్థులను కఠి నంగా శిక్షించాలని ఉత్తరాంధ్ర మహిళా సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కాశీబుగ్గ సూదికొండ ప్రాంతంలో కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా మహిళా సంఘం నాయకులు మాట్లాడుతూ 36 గంటలు పాటు విధులు నిర్వహించి, విశ్రాంతి కోసం వెళ్లిన ఆమెపై ఆసుపత్రి ఆవరణలోని సెమినార్ హాల్లోనే ఈ ఘోరమైన దురాగతానికి పాల్పడ్డారంటే మహిళల భద్రత ఎంత ప్రశ్నార్థకంగా వుందో అర్థమవుతుందన్నారు. నిరంతరం ప్రమాదాల అంచున, ఎలాంటి రక్షణా లేని వాతావరణం మధ్య మహిళలు పనిచేస్తున్నారని తెలిపారు. మహిళలపై హింసను ప్రేరేపించే మద్యం, మత్తు పదార్థాలు, పోర్న్ సైట్లను నిషేధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర మహిళా సంఘం కార్యదర్శి బి.నాగమణి, లక్ష్మి బానమ్మ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**పలాస, ఆగస్టు 23 (వార్త):** గ్రామ పంచాయతీలను స్వర్ణ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీవో ఎన్‌జీ మేషన్నా యుడు అన్నారు. మండలంలోని 16 సచివాలయాలలో శుక్రవారం గ్రామ సభ లను నిర్వహించారు. ఈ సందర్భగా లొద్దభద్ర సచివాలయ గ్రామ సభలో పాల్గొ న్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, సచివాలయం ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అక్కివరంలో గ్రామసభ

**ఆమదాలవలస, ఆగస్టు 23(వార్త):** అక్కివరం పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి హిమబిందు ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. గ్రామాభివృద్ధికి అవసరమైన ఉపాధి పనులపై చర్చించి 2024–25 సంవత్సరానికి ప్రతిపాదనలు చేసి తీర్మానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గురుగుబెల్లి జయ, ప్రత్యేకాధికారి చంద్రశేఖర్, గ్రామ పెద్దలు గురుగుబెల్లి నీలారావు, బెండి రాము, తాంద్ర హరి, మూల రాము, సనపల రమణమూర్తి (రుషి), వార్డు సభ్యులు హనుమంతు రమణ, బెండి రామచంద్ర, ఉపాధి మేట్లు, సచివాలయ, వెలుగు, ఉపాధి సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.





## లక్ష్యాన్ని పూర్తిచేయాలి

**పలాస, ఆగస్టు 23 (వార్త):** గృహ నిర్మాణశాఖలో ఇళ్ల నిర్మా ణంపై లక్ష్యాన్ని పూర్తి చేయాలని తహశీల్దార్ బి.సత్యం అన్నారు. పలాస కాశీబుగ్గ మున్సిపల్ కార్యాలయంలో గృహ నిర్మాణశాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మంజూరు చేసిన హౌసింగ్ పథకంలో భాగంగా ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బిల్లులు అప్లోడ్ చేసి త్వరగా బిల్లులు చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్ర కుమార్, హౌసింగ్ ఏఈ రాజమోహన్, ఆర్ఏ నిరంజన్, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## 17న క్రీడా పోటీలు

**నరసన్నపేట, ఆగస్టు 23 (వార్త):** ప్రభుత్వ ఆదేశాల మేరకు వచ్చేనెల 17వ తేదీ నుంచి ప్రభుత్వ పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించేందుకు గాను చర్యలు చేపడుతున్నామని ఎంఈఓ దాలినాయుడు తెలిపారు. శుక్రవారం నరసన్నపేట ఎంఆర్సీ కార్యాలయంలో మండల పరిధిలోని వ్యాయామ ఉపాధ్యాయులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. వచ్చేనెల 17 నుంచి 29 వరకు మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలను చేపడుతున్నామని తెలిపారు.

## వ్యవసాయ పంపుసెట్లకు నిరంతర విద్యుత్

**నరసన్నపేట, ఆగస్టు 23 (వార్త):** నరసన్నపేట మండలంలో వ్యవసాయ పంప్ సెట్‌లకు నిరంతరం విద్యుత్తు అందించడంతో వరి సాగుతో పంట పొలాలు కళకళలాడుతున్నాయి. తోటాడ, తెలగవలస, గోనపపేట, కోమర్తి, మాకి వలస, కిల్లాం తదితర గ్రామాల్లో వరి, చెరుకు వ్యవసాయ పంపు చెట్ల మీద ఆధారపడి సాగు చేస్తున్నారు. ప్రభుత్వ నిరంతరం విద్యుత్తును అందించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజా సమస్యలు గుర్తించేందుకే గ్రామసభలు

### * ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**సారవకోట, ఆగస్టు 23 (వార్త):** బుడితి గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన గ్రామసభలో నరసన్నపేట శాసనసభ్యుడు బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను గుర్తించేందుకు గ్రామసభలు దోహదపడతాయన్నారు. ఈ సమావేశంలో పలువురు సమస్యలను ఎమ్మెల్యే విన్నారు. 47రకాల ఉపాధి హామీ పనులను ఈ సభలో గుర్తించారు.

### గ్రామ స్వరాజ్య స్థాపనకే ప్రభుత్వ ధ్యేయం







గ్రామ స్వరాజ్య స్థాపనకే కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి తెలిపారు. సారవకోట మండలంలో పలు గ్రామ సభలలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు గ్రామ అభి వృద్ధికి చర్యలు చేపట్టే దిశగా ఈ సభలను నిర్వహిం చడం జరుగుతుందని వివరించారు. గ్రామాలలో ఏమైనా సమస్యల ఉంటే గ్రామసభ ద్వారా ప్రభు త్వానికి తెలియజేయాలని ఆయన స్పష్టం చేశారు.

### పంచాయతీలో సమస్యల పరిష్కారానికి కృషి

పంచాయతీలలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి ఈ గ్రామ సభలు నిర్వహిస్తున్నామని సారవకోట మండల తహశీల్దార్ విజయలక్ష్మి స్పష్టం చేశారు. శుక్రవారం మండల ప్రత్యేక అధికారి పెద్దింటి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సారవకోటలో చేపట్టిన గ్రామ సభలో ఆమె పాల్గొన్నారు. ఈ సభల ద్వారా పంచా యతీలలో పేర్కొని ఉన్న సమస్యలను గుర్తించి వాటిని 100 రోజుల్లో పరిష్కరించే దిశగా కృషి చేయడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు.

**పోలాకి:** తలసముద్రం గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన గ్రామ సభకు ముఖ్య అతిథిగా మాజీ ఏఎంసీ అధ్యక్షుడు బైరి భాస్కరరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చి దాని పరిష్కారానికి కృషి చేసినందుకు చర్యలు చేపట్టాలని పేర్కొ న్నారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు.

### పంచాయతీలో రహదారులు నిర్మించాలి

పోలాకి మండలం పల్లి పేట పంచాయతీలో రహదారుల నిర్మాణాలను త్వరితగతిన చేపట్టాలని గ్రామస్థులు కోరారు. శుక్రవారం స్థానిక పంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో భాగంగా బీజేపీ ఓబీ సీ జనరల్ సెక్రెటరీ ఎండ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సభ దృష్టికి స్థానిక పంచాయతీలో రహదారుల దుస్థితి దారుణంగా ఉందని తెలియజేశారు. దీనిపై దృష్టి సారించి వాటి నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పనులపై సమీక్షించారు.

**నరసన్నపేట:** మాకివలస పంచాయతీలో టీడీపీ మండల అధ్యక్షుడు సిమ్మ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గత ప్రభుత్వ హయాంలో పంచాయతీ అభివృద్ధిలో వెనుకబడి పోయిందని చంద్రశేఖర్ తెలిపారు. నేడు కూటమి హయాంలో పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామన్నారు. అర్హులైన వారికి పింఛన్లు అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. నరసన్నపేట మండలం పరిధిలోని 34 గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం గ్రామ సభలను నిర్వహించారు. సమావేశంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులను గుర్తించారు. గ్రామాలు అభివృద్ధికి గ్రామసభలు ఎంతో దోహదపడతాయని పలువురు కొనియాడారు. గ్రామ సభల్లో అందరి నిర్ణయాన్ని తీసుకుని తగిన ప్రణాళికను రూపొందించాలని కోరారు. పలు గ్రామ సభల్లో సభ్యులు మెజార్టీతో తీర్మానించారు.

### పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తా

యారబాడు పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అన్ని విధాలా కృషి చేస్తానని మాజీ ఎంపీటీసీ రమణ తెలిపారు. శుక్రవారం స్థానిక పంచాయతీలో జరిగిన గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. టీడీపీ హయాంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సహకారంతో పంచాయితీని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు. సమస్యలపై దృష్టి సారిస్తానని ప్రజలకు వివరించారు.

### పంచాయతీలోని సమస్యలు గుర్తించండి

నరసన్నపేట మేజర్ పంచాయతీలో ఉన్న ప్రజా సమస్యలను గుర్తించి ఉపాధి హామీలో పనులు నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి, వికలాంగు శాఖ ఏడి కవిత పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. పట్టణంలో డ్రైనేజీ సమస్య, తాగునీటి సమస్యపై పలువురు సభ్యులు సభలో ప్రస్తావించారు. పారిశుద్ధ్యం మెరుగుపరచాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామస్థులు పాల్గొన్నారు.

### దోమల రహిత పట్టణంగా కృషి

నరసన్నపేట పట్టణంలో పారిశుధ్యం లోపించడంతో దోమల వ్యాప్తి ఎక్కువగా పెరుగుతుందని వాటిని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని టీడీపీ వాణిజ్య శాఖ జిల్లా సభ్యుడు జామి వెంకట్రావు అన్నారు. శుక్రవారం నరసన్నపేట పట్టణంలోని స్థానిక పంచాయతీ కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గ్రామసభ నిర్వహించారు. ఉపాధి పథకం ద్వారా చేపట్టాల్సిన పనులపై చర్చించారు.

### గ్రామాలకు మళ్లీ స్వర్ణయుగం

**జలుమూరు:** శ్రీముఖలింగం గ్రామంలో సర్పంచ్ టి.సతీష్ అధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి.ఉమామహేశ్వరరావు, ప్రత్యేక అధికారి పి.రామశివాజీ, గ్రామ మాజీ సర్పంచ్ టి.బలరాం, గ్రామ నాయకులు దేవ మాస్టారు, సెక్రటరీతో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి పనులపై తీర్మానం చేశారు. అలాగే టెక్కలిపాడు గ్రామసభను నిర్వహించారు. ఉపాధి పనులను గుర్తించారు. కార్యక్రమంలో సర్పంచ్ ధర్మాన నీలవేణి, మాజీ సర్పంచ్ పిరియా వెంకటరావు, వాన లక్ష్మణరావు, వాన మోహనరావు, తాన్ని ఆసిరినాయసు పాల్గొన్నారు.

### కళింగపట్నంలో గ్రామసభ

**గార:** కళింగపట్నం గ్రామ సచివాలయంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. నోడల్ ఆఫీసర్, మండల సర్వేయర్ పి.వెంకటరమణ సమక్షంలో ఉపాధి నిధుల వినియోగంపై చర్చించారు. సమావేశంలో మాజీ సర్పంచ్ , జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు పొట్నూరు కృష్ణమూర్తి, తాళ్లూరు శివ నరసింహ ప్రసాద్ మాస్టారు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ పొట్నూరు వైకుంఠరావు, దాలి నాయుడు, మందుల అన్నాజీరావు, మజ్జి సింహాద్రి, సచివాలయ సెక్రటరీ బి.కిషోర్ కుమార్, లోకేష్, బిల్ కలెక్టర్ రాజేశ్వరి పాల్గొన్నారు.





## ప్రశాంతంగా గ్రామ సభలు

**ఇచ్ఛాపురం, ఆగస్టు 23 (వార్త):** పంచాయతీ రాజ్ శాఖ ఆదేశాల మేరకు అన్ని పంచాయతీలలో ప్రశాంతంగా శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. బాలకృష్ణాపురం గ్రామపంచాయతీ గ్రామసభలో నాలుగు అంశాలు పై చర్చించారు. మరుగుదొడ్లు, విద్యుత్ దీపాలు, కుళాయిలు కనెక్షన్లు ,గ్యాస్ కనెక్షన్లు, మురుగునీరు ఘన వ్యర్థాలు నిర్వహణ, వీధి దీపాలు సిమెంట్ రహదారులు, సిసి డ్రెన్లు, గ్రామాల్లో రోడ్ల నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. సర్పంచ్ ప్రతినిధి లోహిదాస్, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ధర్మపురం సభలో వీఆర్వో ఉప్పాడ రాజారెడ్డి పాల్గొన్నారు. హరిపురం, తెలుకుంచి గ్రామ సభల్లో ఎంఈఓ అప్పారావు, కార్యదర్శి విజయ లక్ష్మి పాల్గొన్నారు.



## 25న బొడ్డపాడులో ప్రొఫెసర్ ముత్యం సంతాప సభ

**పలాస, ఆగస్టు23(వార్త):** బొడ్డపాడులో అమరవీరుల స్మారక మందిరంలో ఈనెల25న ప్రొఫెసర్ ముత్యం సంతాప సభ నిర్వహించనున్నామని పలు ప్రజా సంఘ నాయకులు అన్నారు. ఈ మేరకు బొడ్డపాడు అమరవీరుల స్మారక మందిరం వద్ద శుక్రవారం కరపత్రం విడుదల చేశారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తెలుగు సాహిత్య పరిశోధకులు, శాతవాహన విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ ముత్యం ఈనెల 20న హైదరాబాదులో తన స్వగృహంలో అమరులయ్యారన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగు విద్యార్థిగా చేరి యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల విద్యార్థి సంఘానికి అధ్యక్షునిగా ఎన్నికయి పిడిఎస్‌యు విద్యార్థి ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేశారన్నారు. 1980లో మొదటిసారిగా విద్యార్థి బృందంతో కలిసి శ్రీకాకుళం వచ్చారని చెప్పారు. 1990 లో శ్రీకాకుళం ఉద్యమం తెలుగు సమాజం పై దాని ప్రభావం అనే అంశంపైన పీహెచ్‌డీ చేశారని తెలిపారు. శ్రీకాకుళం ఉద్యమ సాహిత్యాన్ని ప్రపంచానికి తెలియజేయడానికి ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. ఉద్దాన ప్రాంతంలోని ఉద్యమకారులతో ఆయనకు ఎనలేని అనుబంధం ఉందన్నారు. ఆయన మరణం తెలుగు సాహిత్యానికి, చరిత్రకు, ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, లిబరేషన్, పౌరహక్కుల సంఘం, ఇతర ప్రజాసంఘాల నాయకులు వంకల మాధవరావు, పత్తిరి దానేష్, మద్దిల రామారావు, ఢిల్లీరావు, పోలారావ్, దుష్యంత్, జుత్తు వీరాస్వామి, వంకల పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంతోషిమాత ఆలయంలో పూజలు



**గార, ఆగస్టు23(వార్త):** కళింగపట్నం, పెద్దపల్లిపేట గ్రామంలో సంతోషి మాత ఆలయంలో శుక్రవారం భక్తులు పూజలు చేశారు. అమ్మవారికి ఉద్యాపనలు జరిపించారు. పూజా కార్యక్రమాల్లో సంతోషిమాత, ధనలక్ష్మి, కుమారి, గాయత్రి, నేలవేణి, ఆలయ అర్చకులు వెంకట్ శర్మ పాల్గొన్నారు.

## ప్రత్యేకాలంకరణలో రాజ్యలక్ష్మీదేవి



**మందస, ఆగస్టు23(వార్త):** శ్రావణమాసం సందర్భంగా రాజ్యలక్ష్మీదేవి ప్రత్యేకాలంకరణలో దర్శనమిచ్చారు. మందసలోని వాసుదేవ ఆలయంలో గల రాజ్యలక్ష్మి అమ్మవారిని శ్రావణమాసం మూడవ శుక్రవారం పునష్కరించుకుని, అర్చకులు ప్రత్యేకాలంకృతురాలిని చేశారు. మహిళలు భక్తి, శ్రద్ధలతో రాజ్యలక్ష్మీదేవిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు.

## మహిళల భద్రతకు ప్రత్యేక చట్టాలు కావాలి

**మందస, ఆగస్టు 23 (వార్త):** మహిళల భద్రతకు ప్రత్యేక చట్టాలు కావాలని పలువురు వక్తలు అన్నారు. హరిపురంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హరిపురం విద్యార్థులు ప్రధానోపాధ్యాయుడు జి.ఉమారాజ్ ఆధ్వర్యంలో బెంగాల్ పీజీ వైద్య విద్యార్థిని డాక్టర్ మౌనిత హత్యాచార ఘటనపై హరిపురం వీధుల్లో నిరసన ర్యాలీ జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హత్యాచార ఘటన సమాజానికి సిగ్గు చేటన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నిందితులకు కఠిన శిక్షణ విధించాలని డిమాండ్ చేశారు. మహిళల భద్రతకై ప్రత్యేక చట్టాలను చేయడంతో పాటు పటిష్టంగా అమలు చేయాలని కోరారు. ఈ ర్యాలీలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# శ్రీనివాసరావుకు ఆర్థికసాయం



**పాతపట్నం, ఆగస్టు 23 (వార్త):**పాతపట్నంనకు చెందిన శ్రీనివాసరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న పాతపట్నంనకు చెందిన వ్యాపారులు, దాతలు స్పందించి రూ.67,631 సేకరించి శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బికే మెడికల్ షాపు నిర్వాహకుడు రమణ, కలవరపు మధు, మోనింగి రాజు, కలివరపు శ్రీనివాసరావు, శాసనపురి సతీష్, దున్న రమేష్, సింహాద్రి, అనుమంచిపల్లి ప్రసాద్, సైలాడ సతీష్ పాల్గొన్నారు.



## ఆంధ్రకేసరి జయంతి ఉత్సవాలు

**నరసన్నపేట, ఆగస్టు23 (వార్త):** నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.లత.. ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్రాసు నుంచి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు మొట్టమొదటి ముఖ్యమంత్రి ప్రకాశం పంతులని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## టంగుటూరికి నివాళి



**సారవకోట, ఆగస్టు 23 (వార్త):** రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవలు అందించిన టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా సారవకోట తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా నివాళుల అర్పించారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహశీల్దార్ విజయలక్ష్మి మాట్లాడారు. సైమన్ గో బ్యాక్ అంటూ స్వాతంత్ర ఉద్యమంలో నినదించారని గుర్తు చేశారు. ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మందస, ఆగస్టు23 (వార్త): మందస మండలంలో శనివారం విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని ఎక్జక్యూటివ్ ఇంజనీర్ పి.యోగేశ్వర రావు, అసిస్టెంట్ ఇంజనీర్ ఎల్.యోగి చెప్పారు. మందస, హరిపురం 11కేవీ ఫీడర్స్‌కు ఆనుకుని ఉన్న చెట్లు, కొమ్మలు తొలగించడం జరుగుతుందని, మందస, హరిపురం టౌన్ లో విద్యుత్ కు అంతరాయం కలుగుతుందన్నారు. ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నామని, వినియోగదారులు గమనించి సహరించాలని కోరారు.

## సజావుగా గ్రామసభలు

**మందస, ఆగస్టు 23 (వార్త):** రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు మందస మండలంలోని 41పంచాయతీల్లో గ్రామసభలు శుక్రవారం జరిగాయి. 41 మంది పంచాయతీ స్పెషల్ అధికారుల పర్యవేక్షణలో సామాజిక, వ్యక్తిగత పనులను గ్రామసభల్లో గుర్తించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఈ పనులు చేపడతామని అధికారులు చెప్పారు. చీపి పంచాయతీలో ఎంపీడీఓ వాయలపల్లి తిరుమలరావు ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది. మూలిపాడు లో సర్పంచ్ గుసిరి వెంకటరావు అధ్యక్షతన గ్రామసభ జరిగింది. మండలంలోని 41 పంచాయతీల్లో పంచాయతీలో జరిగిన గ్రామసభల్లో స్పెషల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం ఉద్యోగులు, సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## చోరీ కేసులో నిందితుడు అరెస్టు

**పోలాకి, ఆగస్టు 23 (వార్త):** మబుగాంలో తెలుగు గౌరి ఇంట్లో జరిగిన దొంగతనం కేసును పోలీసులు ఛేదించినట్లు నరసన్నపేట సీఐ జె.శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఉదయం సీఐ మాట్లాడుతూ ఈ నెల 2న గౌరి ఇంట్లో నాగరాజు దొంగతనానికి పాల్పడ్డాడన్నారు. 8తులాల బంగారు వస్తువులు పోయాయని గౌరి ఫిర్యాదు చేసిందన్నారు. ఈనెల 22న నరసన్నపేటలో నాగరాజును పట్టుకొని అరెస్టు చేసి, బంగారు వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.




# పరిశోధనలపై ఆసక్తి పెంచాలి

### శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్



**గార, ఆగస్టు 23 (వార్త):** పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో అంతరిక్ష పరిశోధనలపై ఆసక్తి కలిగించాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ ఉపాధ్యాయులకు సూచించారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా గార మండలంలోని కళింగపట్నంలో అంతర్జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా పోర్ట్ కళింగపట్నం లైట్ హౌస్ అధికారులు కోకా వారి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గొండు శంకర్ మాట్లాడుతూ చంద్రయాన్-3 విజయానికి గుర్తుగా ఆగస్టు 23వ తేదీని భారతదేశం నేషనల్ స్పేస్ డేగా నిర్వహిస్తోందన్నారు. 2023 జులై 14వ తేదీ ఇస్రో చంద్రయాన్ 3 అంతరిక్ష యాత్ర చేపట్టి.. ఆగస్టు 23వ తేదీ ల్యాండర్‌ను చంద్రుడిపై దింపిందని వివరించారు. దీంతో ప్రతి సంవత్సరం ఆగస్టు 23వ తేదీ జాతీయ అంతరిక్ష దినోత్సవం నిర్వహించుకోవాలని కేంద్రం ప్రకటించిందని చెప్పారు. ఇందులో భాగంగా అన్ని పాఠశాలలు, డైట్ కాలేజీల్లో విద్యార్థులతో పాటు యువకుల్లో అంతరిక్ష పరిశోధనలపై ఆసక్తి పెంచేందుకుగాను వివిధ కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించిందని వివరించారు. అనంతరం లైట్ హౌస్ ను సందర్శించారు. కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి సహకరించండి

**పాతపట్నం, ఆగస్టు 23 (వార్త):**గ్రామాల అభివృద్ధికి ప్రజలు సహకారం అందించాలని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కోరారు. పాతపట్నం, కాగువాడ, గంగువాడ గ్రామ సచివాలయాలలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రెండో విడతగా 15 వ ఆర్థిక సంఘ నిధులు విడుదల చేసిందని, సర్పంచ్‌లు ఆ నిధులు సక్రమంగా వినియోగించాలన్నారు. గత ప్రభుత్వం పంచాయతీ నిధులను మళ్లించడం వల్ల పంచాయతీలకు నిధుల్లేక అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. ఉపాధి నిధులతో చేపట్టవలసిన పనులను ప్రాధాన్యత క్రమంలో స్థానిక అవసరాల మేరకు అధికారులతో చర్చించి గ్రామాల అభివృద్ధికి ఉపయోగపడేలా వినియోగించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





## ఆల్ ఆంధ్రా రోడ్డులో గోతులు పూడ్చండి

**పాతపట్నం, ఆగస్టు 23 (వార్త):** పాతపట్నం నుంచి మెళియాపుట్టి వెళ్లే ఆల్‌ఆంధ్రా రోడ్డు అధ్వానంగా మారిందని, ఎక్కడికక్కడ గోతులు పడ్డాయని, రోడ్డు కోతకు గురైందని వైసీపీ నాయకుడు బి.నారాయణమూర్తి అన్నారు. శుక్రవారం ఆయన ఈ రోడ్డుకు పడిన గుంతలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డుకు మరమ్మతులు చేయడం వల్ల ప్రమాదాలు అరికట్టవచ్చన్నారు. కురుస్తున్న వర్షాలకు రహదారికి ఇరువైపుల ఉన్న మట్టి కొట్టుకుపోయి గుంతలు ఏర్పడ్డాయన్నారు.

# యువతరానికి అభినందన



**వజ్రపుకొత్తూరు, ఆగస్టు 23 (వార్త):** పూండి గోవిందపురంనకు చెందిన నిరుపేద యువతి గౌతమి వివాహానికి అవసరమైన రూ.25వేలును యువతరం సేవా సమితి ప్రతినిధులు అందజేశారు. గౌతమి తండ్రి శ్రీరాములు తల్లి లక్ష్మి కడుపులో ఉండగానే పాము కాటుతో మృతి చెందాడు. తల్లి లక్ష్మి భవన నిర్మాణ కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించింది. గౌతమిని ఇంటర్ వరకు చదివించింది. ప్రస్తుతం గౌతమికి వివాహ సంబంధాలు చూస్తున్నారు. అయితే పేద కుటుంబం కావడంతో ఆర్థిక ఇబ్బందులు పడుతోంది. విషయం తెలుసుకున్న యువతరం సేవా సమితి స్పందించి 25వేలు సేకరించి ఆ కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో యువతరం సేవాసమితి అధ్యక్షులు చింత మురళి, గౌరకల సునీల్, బత్తిని విగ్నేశ్, కోడి నిహాల్, అన్నెపు లక్ష్మణరావు, గర్తం పుష్పలత, కర్ని సోమేశ్వరరావు, గౌరకల శరత్ మాస్టర్, గర్తం అజయ్, సైని లోకేష్, జినగ తేజ, పవన్, అప్పన్న,, కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## జాతీయ ఎస్టీ కమిషన్ ముందు టెక్కలి ఆదివాసి సమస్య

**టెక్కలి, ఆగస్టు 23 (వార్త):** టెక్కలి మండలం లింగాలవలస పంచాయతీ, సన్యాసిపేట గిరిజనులు భూ సమస్య పైన జాతీయ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు జాతీయ ఎస్టి కమిషన్ జిల్లా కలెక్టర్ నోటీసులు జారీ చేసింది. సన్యాసిపేట గ్రామ రైతులు చిన్నారావు, నాగేశ్వరరావుతో పాటు ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాబ యోగి కమిషన్ ముందు హాజరయ్యారు. శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ సైతం హాజరయ్యారు.

## వ్యాపార సంస్థలకు ఎస్ఐ వార్నింగ్

**ఇచ్ఛాపురం, ఆగస్టు 23 (వార్త):** టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యాపార సంస్థలకు ఎస్ఐ వెన్ను సత్యనారాయణ హెచ్చరికలు జారీ చేశారు. శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. షాప్ దగ్గరకు వచ్చిన కొనుగోలుదారులకు పార్కింగ్ చట్టప్రకారం యజమానులు పార్కింగ్ సదుపాయం కల్పించాలన్నారు. షాపుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పార్కింగ్ సదుపాయం లేని షాప్‌ల యజమానులు సెక్యూరిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. రహదారులపై వాహనాలు పార్కింగ్ చేస్తే షాపుల యజమానులపై అపరాధ రుసుం విధిస్తామన్నారు. ప్రతీ షాప్ ముందు నో పార్కింగ్ బోర్డ్‌లను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. లోడింగ్, అన్ లోడింగ్ ఉదయం 8 గంటల లోపు గాని రాత్రి 8 గంటల తర్వాత మాత్రమే చేసుకోవాలన్నారు.

## లింగనిర్ధారణ నేరం

**ఆమదాలవలస, ఆగస్టు23 (వార్త):** లింగనిర్ధారణ చట్టరీత్యా అతి పెద్ద నేరమని పట్టణంలోని మోనింగివారి వీధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డి. సురేష్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో లింగనిర్ధారణ చట్టంపై సిబ్బందితో కలసి శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు గర్భస్థ పూర్వ, పిండ లింగ నిర్ధారణ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం సిబ్బంది వరుణ్, భూలక్ష్మి, ఉపేంద్ర, రాజారమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కొలిగాం హాస్టల్ తనిఖీ

**ఇచ్ఛాపురం, ఆగస్టు23 (వార్త):**తహ సీల్దార్ ఎన్.వెంకటరావు శుక్రవారం కొలిగాం బీసీ బాలుర హాస్టల్‌ను ఆకస్మికతనిఖీ చేశారు. టాయి లెట్స్, పరిసరాల శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం ఇంటింటా ఓటర్ల తనిఖీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మరణించిన ఓటర్లను తొలగించాలని బీఎల్వోలకు సూచించారు.



Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413